# SWASTIK ENGLISH GRAMMAR



SWASTIK

# ENGLISH GRAMMAR AND COMPOSITION

Price : Rs.150/-

# SWASTIK
# ENGLISH GRAMMAR AND COMPOSITION

## PART - I

## 1. ENGLISH - A WORLD LANGUAGE
## ఇంగ్లీష్ – ఒక ప్రపంచ భాష

**1. ప్రపంచ భాషలలో ఇంగ్లీష్‌కు గల ప్రాముఖ్యమేమిటి ?**

**Ans.** 1) ఇంగ్లీష్ ప్రపంచ భాష,అన్ని ఖండాల్లో సుమారు 60 దేశాల్లో వాడుకలో ఉంది. ప్రపంచంలో 300 మిలియన్ల ప్రజలకు ఇది మాతృభాష.

2) ప్రపంచ దేశాలమధ్య రాజకీయ వ్యవహారములకు, వాణిజ్యమునకు ఇది ఒక ముఖ్యమైన అంతర్జాతీయ భాష.

3) ప్రపంచంలో జరిగే ఉత్తర ప్రత్యుత్తరాలలో 75 శాతం ఇంగ్లీష్‌లోనే జరుగుతున్నాయి.

4) ప్రపంచంలో ప్రచురింపబడే వార్తా పత్రికల్లో 50 శాతం పత్రికలు ఇంగ్లీష్‌లోనే ప్రచురింపబడుతున్నాయి.

5) ప్రపంచంలో ఉన్న రేడియో స్టేషన్లలో 60 శాతం స్టేషన్‌లు ఇంగ్లీష్‌లో ప్రసారాలు చేస్తున్నాయి.

**2. భారతీయులమైన మనము విదేశీ భాషయైన ఇంగ్లీష్‌ను ఏల నేర్చుకొనవలెను ?**

**Ans.** మన దేశానికి స్వరాజ్యం వచ్చి 6 దశాబ్దాలు దాటినా ఇంగ్లీష్ ప్రాముఖ్యత ఏమీ తగ్గలేదు.ఇంగ్లీషు విద్యావిధానం మీద నానాటికి వ్యామోహం పెరుగుతున్నది.

ఈనాటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్యకలాపాలు, న్యాయస్థానాల్లోను, న్యాయశాఖా వ్యవహారాల్లోను ఇంగ్లీష్ కొనసాగుతూనే వుంది. వాణిజ్య సంస్థల్లోను ఇంగ్లీష్ భాష వ్యావహారిక భాషగా ఉంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలోని ఉద్యోగాలలోని నియామకాలకు జరిగే పోటీ పరీక్షలు సైతం ఇంగ్లీష్‌లో నిర్వహింపబడుతున్నాయి.

దేశంలో కాలేజీ విద్యావిధానం విశ్వవిద్యాలయ స్థాయిల్లో గరిపే విద్యా విధానం ఇంగ్లీష్‌లోనే ఎక్కువగా కొనసాగుతోంది.

ఇంగ్లీష్ విద్యను అభ్యసించేవారికి ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉంటాయన్న భావంతో తల్లిదండ్రులు తమ పిల్లలను అతి చిన్న వయస్సు నుండి ఇంగ్లీష్ కాన్వెంటుల్లోను, స్కూళ్ళలోను చేర్పిస్తున్నారు.

దీని వలన ఇంగ్లీష్ మీడియం స్కూళ్ళు, కాలేజీలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి.

గత కొన్ని దశాబ్దాలుగా విజ్ఞాన,శాస్త్ర సాంకేతిక రంగాల్లో విజ్ఞానాభివృద్ధి ఉరకలు వేస్తున్నది.

శాస్త్ర, సాంకేతిక విజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు ఎక్కువగా ఇంగ్లీష్ భాషలో ప్రచురించబడుతున్నాయి.

జవహర్‌లాల్ నెహ్రూ క్రీ.శ1961వ సంవత్సరంలో పేర్కొన్నట్లు “శాస్త్ర సాంకేతిక, మానవ, సామాజిక శాస్త్రాలకు సంబంధించిన అపారమైన విజ్ఞాన ధనాగారాలు తెరచుటకు ఇంగ్లీష్ ఒక తాళం చెవి.”

ఇంగ్లీష్ నుండే వివిధ విజ్ఞాన గ్రంథాలు మన దేశ భాషల్లోకి తర్జుమా చేయబడుతున్నాయి.

ఇంగ్లీష్ మన దేశంలో లైబ్రరీ భాషగా ఉంది. ఒక్కొక్క విశ్వవిద్యాలయంలో సుమారు2 లక్షల గ్రంథాలు, సరాసరిన ఒక్కొక్క కాలేజీలో 25వేల గ్రంథాలు ఉంటున్నాయి. వాటిలో 80 శాతం పుస్తకాలు ఇంగ్లీష్‌లోనే ఉంటున్నాయి.

వివిధ భాషలకు నిలయమైన మన దేశంలో వివిధ రాష్ట్రాల మధ్యఇంగ్లీష్ ఒక అనుసంధాన భాషగా ఉపయోగపడుచున్నది. ఇంగ్లీష్ భాషలోని కొన్నివందల పదాలు మన దేశభాషల్లో కలిసిపోయి వాడుక పదాలుగా మారిపోయాయి. ఉదాహరణకు విద్యావంతులైన తెలుగువారి వాడుక భాషలో సుమారు మూడువేల ఇంగ్లీష్ పదాలు చోటు చేసుకున్నాయని ఒక అంచనా.

# 2. GRAMMAR - వ్యాకరణము

**3. Grammar అనగా నేమి ? Grammar మనమేల చదువవలెను ?**

**Ans. Grammar** అను ఇంగ్లీష్ మాటకు గ్రీకు పదమైన grammar (a letter) అను మాటయు, ఫ్రెంచి మాటయిన grammaire అను మాటయు మూలములై యున్నవి. "Grammar is the science of a language. It is a system of general principles for speaking and writing according to the forms and usage of a language."

ప్రతి భాషకు వ్రాయుటలోను, మాట్లాడుటలోను కొన్ని కట్టుబాట్లు కలవు. మన తెలుగుభాషలో "వారు రేపు వచ్చెను" అనిగాని, "రాముడు నిన్న బడికి వెళ్ళుదురు" అనిగాని వ్రాయము. అట్లు ఎవరైనను వ్రాసినను, మాట్లాడినను హాస్యాస్పదముగా నుండును. అట్లే ఇంగ్లీష్ భాషలో కూడా అట్టి తప్పులు చేయకుండ నిర్దుష్టముగా మాట్లాడుటకు వ్రాయుటకు కొన్ని నియమములు, సంప్రదాయములు కలవు. Grammar అనునది భాషయొక్క అట్టి కట్టుబాట్లను, సంప్రదాయములను గురించి చెప్పును. అది భాషకు ప్రాణమువంటిది. కనుక ఇంగ్లీష్ భాషను నిర్దుష్టముగా వ్రాయదలచిన వారు, మాట్లాడదలచినవారు English Grammar జాగరూకతతో చదువవలెను.

**4. Define 'Grammar' ('గ్రామర్'ను నిర్వచింపుము).**

**Ans.** గ్రామర్ అను పదము కొన్ని ముఖ్యమైన dictionaryలలో ఈవిధంగా నిర్వచింపబడింది.

1) "the study of the formal features of a language as the sounds, morphemes, words or sentences (The Random House College Dictionary)

"భాష స్వరూపము, పదోచ్ఛారణ, పద భాగములు, లేక పదముల, వాక్యముల పరిశీలన గ్రామర్" అనబడును.

2) "the science of a language, from the points of view of pronunciation, inflexion, syntax and historic development : the art of the right use of language by grammatical rules." (20th Century Chambers Dictionary)

"ఉచ్చారణ, పదములందు, లింగవచనాదులందు గల్గు మార్పులు (inflexion) వాక్య నిర్మాణము (syntax) చారిత్రకంగా భాషాభివృద్ధి మొదలగు విషయముల దృష్ట్యా ఒక భాష యొక్క శాస్త్రమే 'గ్రామర్'. గ్రామర్ రూల్స్ ననుసరించి ఒక భాషను తప్పులు లేకుండా వాడుటయే "గ్రామర్".

## 3. ENGLISH LETTERS - ఇంగ్లీష్ అక్షరములు

**5. ఇంగ్లీష్ భాషలో అక్షరములెన్ని? (a) అవి ఎన్ని రకములు? (b) వానికిని, తెలుగు అక్షరములకు గల భేదమేమి? (c) అవి ఏవి? (d) ఇంగ్లీష్ అక్షరములకు ఏమని పేరు? అట్లనుటకు కారణమేమి?**

**Ans.** ఇంగ్లీష్ భాషలో అక్షరములు 26. అవి నాలుగు రకములు.

**a)** అవి 1) పుస్తకములో అచ్చువేయు అక్షరములు (Print letters) 2) వ్రాయుటకుపయోగించు అక్షరములు (Script letters) 3) వానిలో మరలపెద్ద అక్షరములు(Capital letters)4)చిన్నఅక్షరములు(Small letters)అనియు కలవు.

**b)** ఈ నాలుగు రకముల అక్షరములు దిగువ నీయబడినవి. వీని రూపమందు భేదమున్నను, వానిని ఒకే విధముగా పల్కెదము. తెలుగుభాషలో పెద్ద అక్షరములు, చిన్న అక్షరములు అన్న భేదములేదు. పుస్తకములలో అచ్చు వేయు అక్షరములు,మనము వ్రాయు అక్షరములు రూపములో ఒకే విధముగా నుండును. తెలుగు, ఇంగ్లీష్ అక్షరము లలో ఈ భేదమును గమనింప దగును. ఇంగ్లీష్ అక్షరమాల దిగువనీయబడింది.

### 1. PRINT CAPITAL LETTERS

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| A | B | C | D | E | F | G | H | I | J | K | L | M |
| N | O | P | Q | R | S | T | U | V | W | X | Y | Z |

### 2. PRINT SMALL LETTERS

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| a | b | c | d | e | f | g | h | i | j | k | l | m |
| n | o | p | q | r | s | t | u | v | w | x | y | z |

### 3. SCRIPT CAPITAL LETTERS

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| *A* | *B* | *C* | *D* | *E* | *F* | *G* | *H* | *I* | *J* | *K* | *L* | *M* |
| *N* | *O* | *P* | *Q* | *R* | *S* | *T* | *U* | *V* | *W* | *X* | *Y* | *Z* |

## 4. SCRIPT SMALL LETTERS

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| a | b | c | d | e | f | g | h | i | j | k | l | m |
| n | o | p | q | r | s | t | u | v | w | x | y | z |

**c)** ఇంగ్లీష్ అక్షరమాలకు Alphabet అని పేరు. గ్రీకుభాషలో మొదటి అక్షరమునకు Alpha అని, రెండవ అక్షరమునకు Beta అని పేరు. ఆ రెండు పేర్లు కలిసి Alphabet అని పేరు వచ్చింది.

# 4. CAPITAL LETTERS AND SMALL LETTERS
# పెద్ద అక్షరములు – చిన్న అక్షరములు

**6. ఇంగ్లీష్ అక్షరములలో Capital letters, Small letters అంటే ఏమిటి? Capital letters ఎచ్చటెచ్చట వాడవలెను ?**

**Ans.** 1) ఇంగ్లీష్‌లో అక్షరములు ముఖ్యముగా Capital Letters (పెద్ద అక్షరములు) Small Letters (చిన్న అక్షరములు) అని రెండు రకములు.

2) పెద్ద అక్షరములు చిన్న అక్షరములకన్న పరిమాణములో రెట్టింపు ఉండును. వాటిని చిన్న అక్షరముల కన్న రెట్టింపు పెద్దవిగా వ్రాయవలెను. అందుచే వాటిని పెద్ద అక్షరములు అనిరి.

3) ఇంగ్లీషులో పెద్ద అక్షరములను (Capital Letters) దిగువ సందర్భము లలోవాడెదరు.

i) వాక్యము మొదలిడునపుడు మొదటి మాటలోని మొదటి అక్షరము పెద్ద అక్షరమై యుండవలెను.

ii) నేను అను అర్థము వచ్చినపుడు I అను అక్షరమును వాక్యములో అది ఎచ్చట వచ్చినను పెద్ద అక్షరముగానే వ్రాయవలెను.

iii) Proper Nouns అనగా Rama, Sita మొదలగు మనుష్యుల పేర్లు, India China మొదలగు దేశములపేర్లు, Delhi, Rajahmundry మొదలగు నగరములపేర్లు, Asia, Africa మొదలగు ఖండములపేర్లు Indian Ocean, Atlantic Ocean మొదలగు సముద్రముల పేర్లు, Januray, February మొదలగు నెలలపేర్లు, Sunday, Monday మొదలగువారముల పేర్లు, Telugu, English మొదలగు భాషలపేర్లు, Godavari, Ganga మొదలగు

నదులపేర్లు, the Mahabharatha, the Bible మొదలగు పుస్తకముల పేర్లు మొదలగు అన్ని proper nouns (పేర్లు)ను పెద్ద అక్షరములతో మొదలిడి వ్రాయవలెను.

iv) ఇంగ్లీష్ పద్యములో ప్రతి line (పాదము)ను పెద్ద అక్షరముతో మొదలిడి వ్రాయవలెను.

v) O అను ఆశ్చర్యార్థకము.

vi) Quotation లోని మొదటి మాటలోని మొదటి అక్షరమును, భగవంతుని పేర్లు, God (గాడ్), Almighty(ఆల్‌మైటి ), Lord(లార్డ్), Father (ఫాదర్), వాటిస్థానే ఉపయోగించెడి Pronouns (సర్వనామములు)అయిన He, Him, His మొదలగు మాటలను పెద్ద అక్షరములతో మొదలిడి వ్రాయవలెను.

vii) Abbreviations (ఎబ్రివియేషన్స్) సంక్షిప్త అక్షరములను పెద్ద అక్షరముల లోనే వ్రాయవలెను.

# 5. VOWELS AND CONSONANTS
# అచ్చులు – హల్లులు

**7. Vowels (అచ్చులు), Consonants (హల్లులు) అనగానేమి ?**

| | |
|---|---|
| **అచ్చులు** | **A E I O U** |
| **హల్లులు** | **B C D F G H J K L M**<br>**N P Q R S T V W X Y Z** |

ఇంగ్లీష్‌లో A,E,I,O,U అను అయిదు అక్షరములను అచ్చులు అందురు. అచ్చులు అనగా ఇతర అక్షరముల సహాయము లేకయే వానియంతటవి పలుకు నవి. హల్లులువానియంతటనవి స్వతంత్రముగా పలుకబడవు. వాటిని పలుకుటకు అచ్చుల సహాయము కావలెను. ఉదా. Dఅను అక్షరము‘డ్’గ పలుకును. అట్లు పలుకుట కష్టము. దానికి E(ఇ)అను అచ్చును చేర్చుటవలన దానిని(డి)అని పలుక గలుగుచున్నాము. అట్లే Mను (మ్) గను, N ను (న్) గను పలుకుట కష్టము. వానికి అచ్చు ధ్వనిని చేర్చిన ఆ అక్షరములను యమ్ అని యన్ అని పలుకవచ్చును.

అట్లే అచ్చులేని మాటను పలుకలేము. ఉదా. King అను మాటలో అచ్చు అయిన i తీసివేసిన Kng అగును. అట్టి మాటను పలుకగలమా ? పలుకలేము.

కావున అచ్చు ధ్వని లేనిదే యేమాటను పలుకలేమని గ్రహింప వలెను. ఇంగ్లీష్‌లో అచ్చుగాని, అచ్చుధ్వనిగాని లేని మాట (word) ఉండదు. అచ్చులలో ఎక్కువగా వాడు అచ్చు E అందులకే అచ్చులు భాషకు ప్రాణముల వంటివి అని అందురు.

## 6. SYLLABLE - అక్షరముల సముదాయము

**8. Syllable అనగా నేమి ?**

**Ans.** అచ్చుల (Vowels) సహాయము లేనిదే ఇంగ్లీష్ అక్షరములను పలుకలేము. అచ్చు కలిగియుండి ఒక్కసారిగా ఉచ్చరింపగల్గిన అక్షరముల సముదాయమునకు syllable అని పేరు.

ఉదా. sit, man, boy, put అను మాటలను ఒక్కసారిగా పలుకగలుగు చున్నాము. వీనిలో ఒక్కొక్క మాటయందు ఒక్కొక్క అచ్చు(Vowel) మాత్రమే కలదు. కావున ఇట్టిమాటలను ఒకsyllableగల మాటలందుము(Monosyllable words).

Examination అను మాటను తీసికొనుడు. ఈ మాటలో ఎన్ని అచ్చులు కలవు ? నాలుగు అచ్చులు కలవు. కావున ఈ మాటలో నాలుగు syllables కలవని తెలియుచున్నది. ఈ మాటను Exa-mi-na-tion అని syllables క్రింద విడదీసి చదువవచ్చును. చివర syllableలో io అను అచ్చు కలిసియుండి 'అ' ధ్వని ఇచ్చుటచే ఒక అచ్చు ధ్వనిగనే పరిగణింపవలెను.

**9. Syllables యొక్క ఉపయోగమేమి ?**

**Ans.** 1)ప్రతిమాటనుSyllables క్రింద విడదీయగల్గిన దానిని సరిగా ఉచ్చరించుటకు వీలగును. ఉచ్చారణమును బట్టి Spelling ను correct గా వ్రాయవచ్చును. మంచి డిక్షనరీలలో మాటలలోని సిలబిల్స్ మధ్య గీతల నుంచి విడదీసి చూపుదురు.

2) Adjectivesకును adverbsకును degrees of comparison రూపము లేర్పడుటలో రెండుకంటే ఎక్కువ syllables గల పదములకు comparative degreesకు moreను superlative degreesకు mostను చేర్చవలసి యుండును.

3) Syllablesను గూర్చి తెలిసికొనుట మరియొక విధమైన ఉపయోగము కూడ గలదు. ఇంగ్లీషు పద్యరచనలో prosody (ఛందస్సు)కు సంబంధించిన

విషయములు కొన్ని గలవు. ఒక్కొక్క విధమైన పద్యములలో ఒక lineకు (పంక్తికి) ఇన్ని syllables ఉండవలెనను లెక్క ఉన్నది. ఆ విధముగ కూడ syllablesను తెలిసికొనుట అవసరము.

**Note :** Syllables ను తప్పుగా విడతీసి చదువరాదు. ఉదాహరణమునకు brother అను మాటను తీసికొనుము. ఇది రెండు అచ్చులు గల మాట గనుక ఇందు రెండు syllables కలవు. ఆ మాటను syllableగా విభజించునప్పుడు broth-erగా విభజింపరాదు. బ్రద/ఎర్ అని విభజించిన బ్రదఎర్ అగును. కావున దానిని bro/ther (బ్ర/దర్) అని విడదీయవలెను.

## 7. ENGLISH LETTERS AND THEIR SOUNDS
## ఇంగ్లీష్ అక్షరములు – వాటి ధ్వనులు

**10. ఇంగ్లీష్‌లో గల 26 అక్షరములకు గల వివిధ ధ్వనులను ఉదాహరణలతో విశదపరుచుము.**

**Ans.** ఇంగ్లీష్ భాషలో26అక్షరములు మాత్రమే కలవు.వానిలో తమంతట తాము పలుకబడగల అక్షరములు(అచ్చులు)అయిదు మాత్రముకలవు.తక్కిన21 అక్షరములు హల్లులు.ఈఇరువది ఆరుఅక్షరములతోనే వేలకొలదిమాటలనుపలుకవలసి వచ్చుచున్నది. ఇంగ్లీష్ భాషలోనున్న వేర్వేరు ధ్వనుల నన్నింటిని ఈ 26 అక్షరములతోనే పలుకుటసాధ్యముకాదు.ఈ26అక్షరములకుకూడాక్రమానుగుణమైన ధ్వనులులేవు. ఎట్లనగా కొన్ని అక్షరములు అనేకమగు స్వరములను సూచించుచున్నవి.

**ఉదా:** 1) ck అను అక్షరములు రెండును 'క' అను ధ్వనినిచ్చును.

2) కొన్ని అక్షరములు రెండు ధ్వనులనిచ్చును.

ఉదాహరణకు 'g' 'జు' కారముగను,'గ'కారముగను కూడ పలుకును.

3) కొన్ని ధ్వనులకు అక్షరములు లేనేలేవు.

ఈ దిగువను ఇంగ్లీష్‌లోని అక్షరముల వివిధ ధ్వనులు తెలుపబడినవి. వీనిని గమనింప దగును.

## A

**1.** దీనికి (1) అ (2) ఆ (3) ఎ (4) ఏ అను ముఖ్య ధ్వనులు కలవు.

**eg.** 1) అ and (అండ్) మరియు ambi tion (అంబిషన్) ఆశ.

2) "ఆ" అనుధ్వని : father (ఫాదర్) తండ్రి, garden (గార్డెన్) తోట.

3) "ఎ"అనుధ్వని: any(ఎనీ) ఏదైనను.

4) "ఏ"అను ధ్వని : ape (ఏప్) కోతి.

**Note :** "ఆ" కును "ఎ"కును మధ్యస్థ మగు స్వరము 'a' వలన ఏర్పడును.

**eg.** cat,man,ratమొదలగు పదము లలో **'a'** వలన కలుగు స్వరము అభ్యాసము వలన నేర్చుకొనవలసినదే. అది తాటాకు లోని"ఆ"కు"యా" ధ్వనిని పోలియుండును.'ఆ'కు'యా'కు మధ్య ధ్వనిని పలుకదగును.

## B

**2.** ఇది "బ్" ధ్వనిని కలిగియుండును.

**eg.**tub(టబ్),rub(రబ్)కొన్ని మాటలలో ఉచ్చారణ'B'లేకుండా యుండును.

**eg.** dumb (డమ్), lamb (లేమ్), limb (లిమ్), comb (కూమ్).

## C

**3.** దీనికి స్,క్,చ్, ష్ అను నాల్గు ధ్వనులు కలవు.

**eg.**(1) స్ అనుధ్వని: E,I,Y అక్షరములకుముందుఇదివచ్చిన "స్"అను ధ్వనిని కల్గియుండును.

**ఉదా :** 1. cell (సెల్) చిన్నగది.

2. cigar (సిగార్) చుట్ట.

3. cyclone (సైక్లోన్) తుఫాను.

(2) "క్" అను ధ్వని : A, B, L, O, R, U అను అక్షరములకు ముందు వచ్చిన "C" కు "క్" అనుధ్వని కల్గును.

**ఉదా :** cab (కేబ్) చిన్నబండి : class (క్లాస్)తెగ,cobra (కోబ్రా) త్రాచుపాము, crop (క్రాప్) పంట,cur (కర్) కుక్క పిల్ల.

(3) "చ్" అనుధ్వని:"C" అను అక్షరము Hతోచేరినపుడుఈధ్వనినికల్గి యుండును.

**eg.** child (చైల్డ్) పాప,chair (చెయర్) కుర్చీ.

(4) "ష్" అనుధ్వని:ఫ్రెంచి భాష నుండి వచ్చిన మాటలలో ch అను దానికి "ష్" అను ధ్వని కల్గును.

**eg.** Chivalry (షివల్రీ) గ్రీకుభాష నుండి వచ్చిన మాటలలో ch అను దానికి 'క' అనుధ్వని కల్గును.

**eg.** Christ (క్రైస్ట్), Chord (కార్డ్) తాడు.

**సూత్రములు :** (i)cతరువాత e,i,y అను అక్షరములువచ్చినట్లయినcవలె ధ్వనించును.

1. ice (ఐస్) మంచు, 2. rice (రైస్) బియ్యము,అన్నము. 3. niece (నీస్)మేన కోడలు 4. piece (పీస్) ముక్క 5. cin-ema (సినిమా)6. citizen (సిటిజెన్)

పౌరుడు 7. cyclone (సైక్లోన్) తుఫాను 8. certificate (సర్టిఫికేట్) యోగ్యతా పత్రము.

(ii) c తరువాత q,o,u,k,t మొదలగు అక్షరాలుంటే c "క్"గా ధ్వనిస్తుంది.

1. cat (క్యాట్) పిల్లి. 2. cot (కాట్) మంచము. 3. cow(కౌ)ఆవు 4. cock (కాక్) పుంజు 5. cut (కట్) కోయు 6. cap (క్యాప్) టోపి 7. dock (డాక్) రేవు 8. back (బ్యాక్) వెనుక. 9. lock (లాక్) తాళము 10. candidate (కేండి డేట్) అభ్యర్థి (iii) c తరువాత ia లేక ea వచ్చిన c 'ష'గా ధ్వనించును. 1. ocean (ఓషన్) మహా సముద్రము 2. social (సోషల్) సామాజికమైన.

## D

**4.** D అనుహల్లు "డ్"అను ధ్వనిని కలిగి యుండును.

**eg.** God (గాడ్) భగవంతుడు, Mad (మేడ్) పిచ్చి.

## E

**5.** E దీనికి ఈ, ఎ, అ ధ్వనులు కలవు.

1. "ఈ"అనుధ్వని: seat(సీట్) ఆసనము, ream (రీమ్)20దస్తాల కాగితం.

2. "ఎ"అనుధ్వని bed(బెడ్)పక్క, pen (పెన్) కలము.

3. "అ" అనుధ్వని : learn (లర్న్) నేర్చుకొను were (వర్) వున్నవి.

ఇంగ్లీష్అక్షరములన్నింటిలో ఎక్కువగా వాడెడిఅక్షరముEఅని గమనించండి.

**Rules : 1.** E అను అక్షరము "ఎ"గా పల్కును.

1. net (నెట్) వల, 2. wet (వెట్) తడి, 3. when (వెన్) ఎప్పుడు, 4. then (దెన్) అప్పుడు, 5. well (వెల్) బావి, మంచిది, 6. sell (సెల్) అమ్ము.

**2.** E ఇగాపల్కును 1)he(హి) అతడు, 2) she (షి) ఆమె, 3) Be (బి) ఉండు.

**3.** ee 'ఈ'గా ధ్వనించును. 1) see (సీ) చూడు, 2)bee (బీ) తేనెటీగ, 3) weep (వీప్) ఏడ్చు, 4) sleep (స్లీప్) నిద్రించు.

**4.** ea ఈగా ధ్వనించును. 1) clean (క్లీన్)శుభ్రమైన, 2)mean(మీన్) నీచమైన, 3) meat (మీట్) మాంసము, 4) heat (హీట్) వేడి, 5) ఒక మాటలో చివరe వస్తేదానికి స్వతహాగా ఉచ్చారణ ఉండదు. ఈ దిగువమాటలు చూడండి.

1) name (నేమ్) పేరు,

2) lame (లేమ్) కుంటి,

3) same (సేమ్) అదే,

4) shame (షేమ్) సిగ్గు. ఈ పదము లలోమొదటaచివరeవచ్చినది. అప్పుడు a ఏగా ధ్వనించును. e ధ్వనించదు.

**5.** ఈ దిగువ మాటలలో మొదటి చివరeవచ్చినది. మొదట i వచ్చినపుడు ఐగాపలుకును. చివరవచ్చిన ధ్వనించదు.

1) wife (వైఫ్) భార్య, 2) life (లైఫ్) జీవితము, 3) line (లైన్) గీత, 4) pien పైన్ చిక్కుపోవు.

**6.** ఒకేపదములోమొదటOవచ్చి చివర e వచ్చిన O ఓగాపలుకును. e ధ్వనించదు.

1) rose (రోజ్) గులాబి పువ్వు,

2) nose (నోస్) ముక్కు.

**7.** పదములో మొదట u వచ్చి చివర e వచ్చిన u ఊగా పలుకును.

1) tune (ట్యూన్), స్వరము 2) tube (ట్యూబ్) గొట్టము.

**8.** ew (య్యు)గా ధ్వనించును.

i) ewe (య్యు) ఆడగొఱ్ఱె పొట్టేలు.

ii) new (న్యూ) కొత్తది.

iii) dew (డ్యూ) మంచు.

iv) few (ఫ్యూ) కొద్దిమంది.

v) sew (స్యూ) కుట్టుట.

## F

**6.** దీని ధ్వనిని సూచించు అక్షరము తెలుగులోలేదు. పై ముందుపండ్లుతో క్రింది పెదవిని తాకి ఈ ధ్వనిని పుట్టింప వలెను.

**eg.**CUFF (కఫ్) చొక్కా చేతి మడత.

## G

**7.** దీనికి గ్,జ్‌లను రెండు ధ్వనులు కలవు.

1) G గ్ ధ్వని : goal (గోల్) g అను అక్షరము A,O,Uలకు ముందున్నప్పుడు గ్, అను ధ్వనిని కల్గియుండును.

ఉదా : GANG (గాంగ్) GOT జట్టు (గాట్) పొందెను. GUM (గమ్) జిగురు.

2) జ్ ధ్వని : gin (జిన్) ఒక రకము సారాయి; Gypsum (జిప్సమ్) ఒక రకము ఖనిజము.

## H

**8.** H అను హల్లునకు "హ" అను ధ్వని కలదు.

**eg.** high (హై) ఎత్తయిన.

**Note :**H అనుఅక్షరముకొన్ని మాటలలో ఉచ్చారణ కల్గియుండదు. అప్పుడు 'ఆ' గా ఉచ్చరింపవలెను.

**eg.** HOUR (అవర్) గంట; HONOUR (ఆనర్) గౌరవము.

## I

**9.** I అను అచ్చునకు ఐ,ఇ,అ అను మూడు ధ్వనులు కలవు.

1) 'ఐ' ధ్వని : WILD (వైల్డ్) ఆటవిక మైన, MICE (మైస్) చుంచులు.

2) 'ఇ' ధ్వని : tin (టిన్) డబ్బా, lid (లిడ్) మూత.

3) 'అ' ధ్వని : girl (గర్ల్) బాలిక, bird (బర్డ్) పక్షి.

**Rules : 1** I ఇ గా ధ్వనిస్తుంది.

1) ill (ఇల్) జబ్బుపడు

2) kill (కిల్) చంపు

3) will (విల్) మరణశాసనము

4) big (బిగ్) పెద్దదైన

**2.** I ఐ గా ధ్వనిస్తుంది.

1) mild (మైల్డ్) మెతక

2) kind (కైన్డ్) దయగల

3) bind (బైండ్) కట్టు

**3.** ఒకమాటలో gh వస్తే ఆ మాటలో వచ్చే i ఐగా ధ్వనిస్తుంది.

1) light (లైట్) వెలుతురు

2) might (మైట్) శక్తి

3) bright (బ్రైట్) ప్రకాశము

4) right (రైట్) సరైన

**4.** కొన్నిపదములలో I 'అ'గా ధ్వనిస్తుంది.

1) firm (ఫర్మ్) గట్టిగా

2) first (ఫస్ట్) ప్రధమమైన

## J

**10.** దీనికి 'జ్' అనుధ్వని మాత్రమే కలదు.

**eg.** jug (జగ్) కూజ, jute (జూట్) జనపనార.

## K

**11.** దీనికి 'క్' అను ధ్వని కలదు.

**eg.** kick (కిక్) తన్ను, ark (ఆర్క్) పెద్ద పడక, ఇది N కు ముందున్నప్పుడు దీనికి ఉచ్చారణ ఉండదు.

**eg.** knee (నీ)మోకాలు, knife (నైఫ్) కత్తి.

## L

**12.** దీనికి 'ల్' అనుధ్వనిమాత్రమే కలదు.

**eg.** ball (బాల్)బంతి, bell (బెల్) గంట. talk (టాక్), walk (వాక్) నడచు అను మాటలలో I కు ఉచ్చారణ లేదు.

## M

**13.** అను హల్లునకు 'మ్' అను శబ్దము మాత్రమే కలదు.

**eg.** am (యామ్) అయి ఉన్నాను, gum (గమ్) జిగురు.

## N

**14.** అను హల్లుకు 'న్' అను ఉచ్చారణ మాత్రమే కలదు.

**eg.** coin (కాయిన్) నాణెము, join (జాయిన్) చేరు.

## O

**15.** అను అచ్చునకు ఓ, ఆ, ఊ, ఉ అను ఉచ్చారణలున్నవి.

1) ఓ ధ్వని : note (నోట్) గమనించు

2) ఆ ధ్వని : cot (కాట్) మంచము

3) ఊధ్వని move(మూవ్) కదలించు.

4) ఉ ధ్వని : good (గుడ్) మంచి.

## P

**16.** అను హల్లుకు 'ప్' అను ధ్వని మాత్రమే కలదు.

**eg.** cup (కప్) గిన్నె; cap (క్యాప్) టోపి.

ఈ అక్షరము కొన్ని పదములలో ఉచ్చరింపబడదు.

ఉదా : receipt (రిసీట్) రసీదు, psalm (సామ్) గీతము.

## Q

**17.** ఇది 'క్' అనుధ్వనినికలిగి యుండును. ఇదిఎల్లప్పుడుuతోకలిపి చేరియుండును.

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Swastik+English+Grammar

* * *